ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 9
సంచిక : 13
పేజీలు : 3
ఆదివారం, ఆగస్టు 03, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఇంటి పన్నులు వసూలు చేయాలి

**- డీఎల్పీవో రాంబాబు**



**టీ మీడియా, ఆగస్టు 02, సింగరేణి (కారేపల్లి) :**
ఇంటి పన్నులు వసూళ్లు డిసెంబర్ చివరినాటికి నూరు శాతం పూర్తి చేయాలని ఖమ్మం డివిజన్ పంచాయతీ అధికారి రాంబాబు ఆదేశించారు. శనివారం కారేపల్లి మండల పరిషత్ సమావేశమందిరంలో కారేపల్లి, కామేపల్లి మండలాల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో డీఎల్పీవో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల ప్రభలకుండా పారిశుధ్య పనులు నిరంతరం చేయించాలన్నారు. నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని బయటకు పంపించాలన్నారు. పంపించే మార్గం లేకుంటే నిల్వ ప్రదేశంలో అయిల్ బాల్స్ వేయటం, తిమోస్ పాస్ చల్లించాలన్నారు. పంచాయతీ పరిశుభ్రంగా ఉండేలా రహదారికి ఇరువైపున పిచ్చిమొక్కలు, తుప్పలు

మిగతా 3లో

# సాగర్ వద్ద 'పర్సనల్' రూల్

**తెలిసిన వారికి రెడ్ కార్పెట్**

**సామాన్యులకు నో ఎంట్రీ బోర్డ్**

**టీ మీడియా,ఆగస్టు 2,నాగార్జున సాగర్ :**
నాగార్జున సాగర్ డ్యామ్? 26 క్రస్ట్? గేట్లను ఎత్తడంతో ఆ దృశ్యాలను చూడడానికి పర్యాటకులు పెద్ద ఎత్తున వస్తున్నారు. జలాశయం వద్ద పర్యాటకుల తాకిడి మరింత పెరగడంతో అక్కడి భద్రతా సిబ్బంది కొంతమందిపై పక్షపాతం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రస్ట్ గేట్లను జలాశయం పైకి వెళ్లి చూడాలని చాలా మంది పర్యాటకులు ఆశపడి వెళ్లడం సర్వ సాధారణమైన విషయమే.

**డ్యామ్? పైకి అనుమతి లేదని బోర్డు**
నాగార్జున సాగర్? వద్ద సిఫార్సు, పలుకుబడి కలిగి ఉండి ఫోన్ చేయిస్తే సీఆర్పీఎఫ్ సిబ్బంది, ప్రత్యేక భద్రతా బలగాలు పక్షపాతం వహించే ప్రక్రియకు తెర తీస్తున్నట్లు పర్యాటకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో భద్రతా కారణాల రీత్యా డ్యామ్? పైకి ఎవరికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు అనే బోర్డు పెట్టి మరీ సీఆర్పీఎఫ్ సిబ్బంది ఏకంగా సిఫార్సులకు పర్మిషన్? ఇస్తుంటే నాగార్జున సాగర్? భద్రత ఏమైపోతుందని కొంతమంది పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మీడియాకు నో పర్మిషన్**
నాగార్జున సాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసే సమయంలో మంత్రులు ఉత్తమ్? కుమార్? రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్?లు వస్తే మీడియా ప్రతినిధుల వాహనాలకు కూడా అనుమతి ఇవ్వలేదు. పైగా 2 కిలో మీటర్ల నడక మార్గం ద్వారా మాత్రమే వెళ్లాలనే నిబంధన పెట్టారు. ఇది చాలా దారుణం అని పలువురు మండిపడ్డారు.

**ఇలా చేస్తే భద్రతా కారణాలు అడ్డురావా?**
నాగార్జున సాగర్? డ్యామ్? భద్రత బలగాల్లో విధులు నిర్వర్తిస్తున్న వారు అక్కడ ఎవరైనా ఉంటే వారి కుటుంబాలు, బంధువులు, మిత్ర బృందం అందరూ జలాశయం పరిసరాల్లో ఎక్కడైనా సంచరిస్తున్నారు. అదే సమయంలో భద్రతా కారణాల పేరు చెప్పి సామాన్యులను అడ్డుకుంటుండటంతో తెలిసిన వారు ఉండే ఒక లెక్క, లేకపోతే మరో లెక్క ఎందుకంటూ పర్యాటకులు సెక్యూరిటీ సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయం వద్ద జరుగుతున్న సిఫార్సుల వ్యవహారంపై సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.






**22 గేట్లు ఎత్తి నీటి విడుదల :** ఎగువన కురుస్తున్న వర్షాలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో సాగర్ 26 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. 22 గేట్లు 5 అడుగుల మేర ఎత్తి నీటి విడుదల ప్రక్రియ జరుగుతోంది. నాగార్జునసాగర్ నుంచి 2.12 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వెళుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2,12,799 క్యూసెక్కులు ఉండగా, ఔట్‌ఫ్లో 2,12,799 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 590అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 585.10 అడుగులు ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 297.43 టీఎంసీలుగా ఉంది. నాగార్జున సాగర్? ఉమ్మడి నల్గొండ జిల్లా సాగు, తాగు నీటి అవసరాల కోసం స్వాతంత్ర్యానంతరం నిర్మించారు. 1955 డిసెంబర్ 10వ తేదీన అప్పటి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు.



## గంజాయి కేసు నిందితులకు కౌన్సిలింగ్

**-అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా..**

**టీ.మీడియా,ఆగస్టు2,చింతూరు:**
చింతూరు సబ్ డివిజన్ పరిధిలో నివసిస్తున్న గంజాయి కేసులలో వున్న నిందితులకు సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం నందు అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా కౌన్సిలింగ్ ఇచ్చారు. గంజాయి పంటను సాగు చేయడం, గంజాయిని రవాణా చేయడం, గంజాయిని తాగడం నేరమని, గంజాయి రవాణా విషయంలో పైలట్ గా వెళ్లడం, కూలి పనికి వెళ్లడం కూడా నేరమని తెలియజేశారు. గంజాయి సంపాదనతో సంపాదించిన ఆస్తులన్నిటిని ప్రభుత్వం జప్తు చేస్తుందని అందువల్ల గంజాయి జోలికి వెళితే కుటుంబాలు నాశనం అవుతాయని తెలిపారు. గంజాయి కేసుల్లో ఉన్న ప్రతి ఒక్కరిపై పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసి, వారిపై నిఘా ఉంచుతామని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తామని తెలిపారు. మళ్ళీ ఇంకో గంజాయి కేసుల్లో ఇరుక్కుంటే వారిపై పిట్ ఎన్ డి పి ఎస్ చట్టం కింద జైల్లో నిర్బంధిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మంచి మార్గంలో నడిచి, సమాజంలో

మిగతా 3లో

## ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు

**-ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు**

**-పారదర్శకంగా సమాచార హక్కు చట్టాన్ని అమలు**

**ఖమ్మంబ్యూరో**
ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలని ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు అన్నారు.కలెక్టరేట్ లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయాన్ని సమాచార హక్కు చట్టం కమీషనర్ పీ.వీ. శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని ఆర్టిఐ సంబంధిత రిజిస్టర్ లను, వచ్చిన దరఖాస్తులను, పంపిన సమాధానాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూలిసమాచార హక్కు చట్టంపై గత కొన్ని రోజులుగా నిర్లిప్తత ఏర్పడినట్లు భావం అందరిలో వచ్చిందని, 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమీషనర్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కారం చేయడంతో పాటు అధికారులలో

మిగతా 3లో



## భూ భారతిలో పేరుంటేనే భూమి భద్రం

**-వ్యవసాయం వ్యాపారంగా మారింది**

**-రైతు కమీషన్ సభ్యులు భూమి సునిల్ కుమార్**

**టీ మీడియా, ఆగస్టు 02, సింగరేణి(కారేపల్లి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భూమికి భద్రత కల్పించటానికి రూపొందించిన భూ భారతిలో పేరుంటే భూమి హక్కు భద్రత ఉన్నట్లే అని తెలంగాణ భూ భారతి రూపకర్త, రైతు కమీషన్ సభ్యులు భూమి సునిల్‌కుమార్ అన్నారు. భూభారతి, రైతుహక్కులపై శనివారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో అవగాహన సదస్సు జరిగింది. ఈసదస్సులో సునిల్‌కుమార్ మాట్లాడుతూ ధరణి లోపాల పుట్ట అని దానిని సవరించి రైతు భూమికి భద్రత, భరోసా కోసం తీసుకవచ్చిందే భూ భారతి అని అన్నారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 18లక్షల ఎకరాలు ధరణిలో ఎక్కలేదన్నారు. ఆ భూములకు హక్కు కల్పించటానికి భూ భారతిలో అవకాశం కల్పించటం జరిగిందన్నారు. దానికి భూ రెవిన్యూ సదస్సులలో 30 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటారని ఆశించామని, రైతులకు సరైన అవగాహన లేక పోవటంతో కేవలం 8.44 లక్షలు మంది మాత్రమే దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం జీవనవిధానం నుండి వ్యాపారం రూపారంతరం చెందిందని రాష్ట్రలో 10 లక్షల ఎకరాలలో కార్పొరేట్ సంస్థలతో ఒప్పంద వ్యవసాయం సాగుతుందన్నారు. ఈ ఒప్పంద వ్యవసాయంకు ఎలాంటి ఎంవోయు లేక పోవటంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. వ్యవసాయానాకి 174 న్యాయ చట్టాల సారంగా ఉందన్నారు. రైతు చట్టాలపై అవగాహనతో న్యాయ రక్షణ పొందవచ్చున్నారు.

చట్టాలు వాడుకుంటేనే సాగు సాగుతుందాన్నరు.

**అనుభవదారు కాలం రావాలి**



ధరణిలో అనుభవదారుని కాలం లేక పోవటంతో రైతులు తీవ్రనష్టపోయారని భూ భారతిలో ఆనుభవదారుని కాలం తీసుకరావాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కోరారు. ప్రాంతాల వారిగా చట్టాలు ఉన్నాయని వాటిని కాపాడుకుంటునే భూ భారతి పటిష్టంగా అమలు జరుగుతుందన్నారు. ఏజన్సీ ప్రాంతంలో గిరిజన, గిరిజనేతరులు సోదరులుగా మసలుతున్నారన్నారు. ధరణిని తీసుకవచ్చిన కేసీఆర్ అనుభవదారుకాలంతొలగించి రైతు ఆత్మహత్యలు, భూతగాదాలకు కారకుడ్కెనారని

మిగతా 3లో




# దేశ ప్రజలకు మోడీ సమాధానం చెప్పాలి

**వాగ్దానాలు అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

**కొత్తగూడెం**
ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్ పాకిస్తాన్ యుద్ధ విరమణ విషయంలో పదేపదే యుద్ధం నేనే ఆపేనంటున్న ట్రంప్ వ్యాఖ్యలపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. కొత్తగూడెం లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ పాకిస్తాన్ యుద్ధం నేనే ఆపేనని పదేపదే చెబుతున్నప్పటికీ అది అబద్ధమని రెండు దేశాల మధ్య సమస్యను మేమే పరిష్కరించుకుంటామని అమెరికా జోక్యం తగదని చెప్పడానికి ప్రధాని మోడీకి నోరు రావట్లేదని ఆయన విమర్శించారు. పార్లమెంటులో ప్రతిపక్షాలు కూడా ట్రంప్ జోక్యం ఉందా లేదా అనే ప్రశ్నకు మోడీ సమాధానం చెప్పకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. ఇటీవల భారత్ పై సునా?లు విధిస్తామని చెప్పినప్పటికీ అమెరికా విషయంలో నోరు మెదపడం లేదని మరోవైపు బ్రిటన్ కూడా వాణిజ్య ఒప్పందం పేరుతో సుంకాళి విధిస్తుంటే మాట్లాడడం లేదని ఆరోపించారు. భారత వ్యవసాయ రంగాన్ని అమెరికాకు అప్పచెప్పే చీకటి ఒప్పందానికి మోడీ ట్రంప్ తో స్నేహబంధంకొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు.

పహల్గాం దాడులను బిజెపి రాజకీయాల కోసం వాడుకుందనీ, దేశంలో ప్రతి అంశాన్ని మతకోణంలో చూస్తున్నారని ప్రజల మధ్య మత వైషమ్యాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు.

**వాగ్దానాలు అమల్లో కాంగ్రెస్ విఫలం**
రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయి లబ్ధిదారులకు చేరట్లేదని ఆరోపించారు.
ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు అందడం లేదనీ రాజకీయ పార్టీ నాయకులు చెప్పినవారికే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం సరైనది కాదనీ అన్నారు.

**ఐదు పంచాయతీలు కలపాలి**
అయోధ్యలో రాముడి కాదు భద్రాచలం రామాలయం అభివృద్ధి కూడా చూడాలనీ ఎద్దేవా చేశారు.భద్రాద్రి రాముడి పై వివక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.పోలవరం నిర్మిస్తే భద్రాచలం మునగాక తప్పదనీ దీని రక్షించాల్సిన బాధ్యత ఉందనీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతి నేని సుదర్శన్ రావు అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి ఎం జ్యోతి అన్నవరపు సత్యనారాయణ కారం పుల్లయ్య కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## మాకు తిండి పెట్టండి సారు

**టీ మీడియా,ఆగస్టు 2,దమ్మపేట:**
ఆకలితో అలమటిస్తున్న గిరిజన పాఠశాల విద్యార్థులుపేద విద్యార్థులకు సరైన భోజనం కూడా అందించలేని దుస్థితికి విద్యావ్యవస్థను దిగజార్చిన విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం చీపిరిగూడెంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో నెల రోజులుగా సరైన తిండి లేక ఆకలితో అలమటిస్తున్న విద్యార్థులఉడకని అన్నం పెడుతున్నారని, కుళ్ళిన అరటిపండ్లు ఇస్తున్నారని, భోజనం బాగాలేదని పడేస్తే తిడుతున్నారని ఆరోపిస్తున్న విద్యార్థులుమెనూ ప్రకారం కూడా భోజనం పెట్టడం లేదని, ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు.

# పల్లె ప్రకృతి వనంతో విద్యార్థులు అవస్థలు.

**-కోతులు ,సర్పాలకు నిలయం**
**-వేరేచోటికి మార్చాలని వేడుకోలు..**

**టీ మీడియా ,ఆగస్టు 2, కొణిజర్ల**
:మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో గత ప్రభుత్వంలో హయంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. ఇదే ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాల తో మూడు అంగన్వాడి కేంద్రాలు కూడా ఒకే బిల్డింగ్ నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలకు సంబంధించి బాత్రూం కూడా పల్లె ప్రకృతి వనంలో గుబురుగా చెట్ల మధ్యలో ఉండటంతో. విరామ సమయంలో బాత్రూంకి వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్న దుస్థితి. కాగా అందరూ చిన్నపిల్లలు కావడంతో ఎక్కడ కోతుల మీద పడతాయని ఎలాంటి విషపూరిత సర్పాలు బాత్రూంలో ఉంటాయని బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితి. మధ్యాహ్నం భోజనం వండుతున్న సమయంలో కోతులు కూరగాయలకు ఎత్తుకపోవడం లాంటి సంఘటన అనేకం. అంగన్వాడి కేంద్రంలో పిల్లలు కూడా భయం భయంగా కూర్చోవాల్సిన పరిస్థితినెలకొంది. అంగన్వాడీ కేంద్రానికి గర్భిణీ స్త్రీలు బాలింతలు పోషకాహారం తినేటప్పుడు కానీ తీసుకెళ్తున్న సమయంలోను కోతులు లాక్కొని సంఘటన అనేకం . అంగన్వాడి కేంద్ర ప్రత్యేకమైన బాత్రూంలు లేకపోవడంతో అందరూ చెట్లలో నిర్మించిన బాత్రూంలో వాడాల్సిన పరిస్థితి.గతంలో ఇది ప్రైమరీ స్కూల్ కి ఎదురుగా ప్రైవేట్ స్థలంలో ఎదురు చెట్లు గుబురుగా ఉండి కోతులకు నివాసంగా ఉండేది. కానీ ప్రస్తుతం అది పోయిందిగా అనుకుంటే. పాఠశాల ప్రాంగణంలోనే పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. దీనితో కోతులకు విష సర్పాలకు నిలయంగా మారి మరింత ప్రమాదకరంగా తయారైన పరిస్థితి.కనీసం ఇప్పటికైనా పల్లె ప్రకృతి వనం ఈ ప్రాథమిక పాఠశాల నుంచి తీసివేసి, ఊరు బయట ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు.






## దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

**టి మీడియా, ఆగస్టు 2,పినపాక ప్రతినిధి**
:బూర్గంపాడు మండల పరిధిలోని ముసలమడుగు పంచాయతీ రామాపురం కు చెందిన డేగల కోటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందాడు.బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత శనివారం మృతదేహానికి నివాళులర్పించి, దహన సంస్కారాలకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుర్సం వెంకన్న, భూక్యా మోహన్, వాసం నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) సానుభూతిపరులు గొర్రెముచ్చు మృతి



**టీ మీడియా,ఆగస్టు 2,వైరా:**
మండలం వల్లాపురం గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ సభ్యుడు గోర్రెముచ్చు జీవరత్నం తల్లి పార్టీ సానుభూతిపరురాలు గొర్రెముచ్చు బాగ్యమ్మ (75) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలికి భర్త, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు గోర్రేముచ్చు జీవరత్తం పార్టీ సభ్యులుగా పనిచేస్తున్నారు. సమాచారం తెలియగానే సిపిఐ(ఎం) వైరా రూరల్ మండలం కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, రూరల్ మండల కమిటీ సభ్యులు బాజోజు రమణ, వైరా పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల మోహన్ రావు, వైరా శాఖ కార్యదర్శి ఓర్సు సీతారాములు, వల్లాపురం శాఖ కార్యదర్శి గొర్రెముచ్చు నవీన్ అమరజీవి గొర్రెముచ్చు బాగ్యమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలు వేసి నివాళులు అర్పించారు. విరితోపాటు పార్టీ సభ్యులు గొర్రెముచ్చు జయరాజు, గొర్రెముచ్చు జైపాల్, గొర్రెముచ్చు నాగరాజు, గొర్రెముచ్చు యాకోబు, బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులు తదితరులు నివాళులు అర్పించారు.

## ఘనంగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం

**టీ మీడియా,ఆగస్టు 2, మధిర**
మండల పరిధిలోని ఆత్కూర్ గ్రామంలోని శ్రీనిధి పాఠశాలలో శనివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. స్నేహితుల మధ్య గల బంధాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. సంగీతం, నృత్యం, కవిత్వం, బహుమతుల పరస్పర వినిమయం వంటి కార్యక్రమాలు విద్యార్థుల ఉత్సాహాన్ని మరింత పెంచాయి.



## స్మార్ట్ కిడ్జ్ లో ఫ్రెండ్ షిప్ డే జోష్.

**టి మీడియా,ఆగస్టు 2,ఖమ్మం:**
స్నేహబంధం విశిష్టతను తెలియజేస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించారు.పాఠశాల చిన్నారులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని మురిసిపోయారు. తమ మిత్రులకు మిఠాయిలు తినిపిస్తూ స్నేహ బంధాన్ని, ఆత్మీయతను చాటిచెప్పారు. పాఠశాలలో ప్రతి తరగతిలో విద్యార్థులు స్నేహితుల దినోత్సవ వేడుకల్లో సంబురంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పురాణాల కాలం నుండి స్నేహబంధానికి విశిష్టత ఉందని తెలిపారు. ధనిక,పేద, కుల,మత,వర్గ బేధాలు లేకుండా స్నేహబంధం ఔన్నత్యాన్ని చాటి చెప్తున్నారు అని తెలిపారు. పూర్వకాలంలో శ్రీకృష్ణుడు- కుచేలుడు,దుర్యోధనుడు-కర్ణుడు తదితరుల స్నేహాలు ఇప్పటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సోషల్ మీడియా యుగంలోనూ స్నేహబంధాలు పదిలంగా, రెట్టింపుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నప్పుడు వ్యక్తులకు మొదట గుర్తుకొచ్చే బంధం స్నేహితులేనని, ఈ స్నేహాలు చిరకాలం,జీవితాంతం మనుగడ సాగిస్తూనే ఉంటున్నాయని తెలిపారు.తమ పాఠశాలలో విద్యార్థుల్లో స్నేహ బంధాల విలువలను చాటి చెప్పేందుకు స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని, దీని ద్వారా చిన్నతనం నుండే ఫ్రెండ్షిప్ విలువ తెలుసుకొని భవిష్యత్తులో మిత్ర బంధాన్ని కొనసాగిస్తూ ఆత్మీయంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వున్నం వారి వివాహ వేడుకకుమాజీ ఎంపీ నామ

**టీ మీడియా ,ఆగస్టు 2, భద్రాద్రి కొత్తగూడెం** :జిల్లా, పాల్వంచ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం రాత్రి వున్నం వారి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన సతీమణి శ్రీమతి చిన్నమ్మ మరియు కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ప్రియాంక - అనుదీప్ దంపతులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో నడవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకకు నామ సోదరులు రామారావు, సీతయ్య, కృష్ణయ్య దంపతులతో పాటు కుటుంబ సభ్యులు కమ్మ శ్రీను, మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావు, నామ భవ్యతేజ, సాయిరాం తదితరులు హాజరయ్యారు.



